వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 01 ఏప్రిల్ 2023


## మాతృ మరణాలు జరగకుండా చూడాలి

### - డిఎంహెచ్‌వో కొండయ్య



**రాయచోటి అర్బన్, మార్చి 31ప్రభాతవార్త:**

వైద్య సిబ్బంది మాతాశిశు సంరక్షణ సేవలు సక్రమంగా అందించి మాతృ మరణాలు జరగకుండా చూడాలని కోరారు. శుక్రవారం డిఎంహెచ్‌వో కార్యాలయంలో ఫిబ్రవరి, మార్చి నెలలో జరిగిన మాతృ మరణాలపై డిఎంహెచ్‌వో ఆధ్వర్యంలో కమిటీ సమీక్ష నిర్వహించారు. రామాపురం, ఎండపల్లి, చిన్నమండెం, ఓబులవారిపల్లె, చెంబకూరు, మదనపల్లిలో జరిగిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐవో డాక్టర్ ఉషశ్రీ, రాయచోటి ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ జీనత్ బేగం, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, అనస్థ టిస్ట్ డాక్టర్ వెంకట శివ, డాక్టర్ శైలేష్, రామాపురం, ఎండపల్లి, చిన్నమండెం, ఓబులవారిపల్లి, చెంబకూరు, మదనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయాలు

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**గాలివీడు, మార్చి 31ప్రభాతవార్త:**

గ్రామ స్వరాజ్యానికి ప్రతి రూపం జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాలివీడులో గాలివీడు-2 గ్రామ సచివాలయ నూతన భవనాన్ని, గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి పనులను శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ క్యాక్రమంలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ వేదమూర్తి రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గంగాధర్‌నాయుడు, నాగభూషణ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణం

### కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### పాల్గొన్న టిటిడి జెఈవో, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్



ద్వజారోహణం చేస్తున్న అర్చకులు





**ఒంటిమిట్టమార్చి31ప్రబాతవార్త:**

ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయ ం ధ్వజారోహణం తో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10నుండి 10.20 గంటల వరకు వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్దంగ గరుడ పటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకటణబట్టర్ రాజేష్ కుమార్ ఆద్వ ర్యంలో ఈ కార్యక్రమం ఆత్యంత వైభవంగా జరిగింది. ఈక ార్యక్రమంలో టిటిడిజెఈవో వీరబ్రహ్మం,జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ,రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈసందర్భంగా టిటిడిజెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు తెలి పారు. ఈ ఉత్సవాల్లో ప్రాదానంగా ఏప్రిల్ 3న హనుమంతు సేవ, ఏప్రిల్ 5 న కల్యాణోత్సవం, 6వ తేదీన రదోత్సవం, 8న చక్రస్నానం జరుగుతాయన్నారు. కల్యాణం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారుజిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోని ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. కల్యాణనికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పట్లు చేపడుతున్నామన్నారు. కంకణబట్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూముందుగా గరుడద్వజాపటాన్ని ఊరేగం పుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట నేత్రోల్మీలనం, నిర్వహించామన్నారు. ద్వజస్తంబానికి నవకలశపంచామృతాభిషేకం చేసినట్లుతెలిపారు. రాగతాల నివేదన ద్వారా ఇంద్రాది సకల దేవతలను నవగ్రహాలను ఆష్టదిక్పాలకులను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు చదుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలోశిక్షణా కలెక్టర్ రాహుల్‌మీనా, ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, సూపరింటేండెంట్‌లు వేంకటేషయ్య,సుబ్రమణ్యం తదితరులుపాల్గొన్నారు.

**కల్యాణోత్సవ ఏర్పట్లును పరిశిలించిన టిటిడి జెఈవో వీరబ్రహ్మం**

కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ నెల 5 వతేదీన జరగనున్న సీతారాముల కాల్యాణోత్సవ ఏర్పట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ తో కలిసి ఏర్పట్లును పరిశీలించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్యాణోత్సవం రోజున పట్టు వస్త్రాల సమర్పణకు వచ్చినప్పుడు ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పట్లపై ఆదికారులతో జెఈవో చర్చించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పట్లుపై జిల్లా ఆదికారులతో చర్చించారు. జాయింట్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లా నుంచి డిప్యూటేషన్ మీద నియమించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆనంతరం ఆలయ వద్ద గల పరిపాలన భవనంలో జెఈవో వివిద విబాగాల ఆదికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్య క్రమంలో డిఎఫ్‌వో శ్రీనివాస్,ఎస్ఈ వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఈఈ సుమతి,డిప్యూటీ ఈవోలు నటేష్‌బాబు, గుణభూషన్‌రెడ్డి, శివప్రసాద్, సుబ్రమణ్యం,ఆదనపు ఆరోగ్యాదికారి సునీల్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.





కల్యాణ వేదికను పరిశీలిస్తున్న జెఈవో,జాయింట్ కలెక్టర్

## జిల్లాలో పదవ తరగతి పరీక్షలు విజయవంతం చేయండి

### మాస్ కాపీయింగ్ పూర్తిగా అరికట్టాలి

### పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరు మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవచ్చు

### పదవ తరగతి పరీక్షల నిర్వహిణకు అందరూ సహకరించాలి





**రాయచోటి, మార్చి 31 ప్రభాతవార్త**

జిల్లాలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు విజయవంతానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ విద్యాశాఖ చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి స్పందన హాలులో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డీఈవో ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులతో ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి మంచి పేరు తీసుకువచ్చారని, అదేవిధంగా ఈ ఏడాది కూడా ఎలాంటి చిన్న పొరపాటుకు, సంఘటనలకు తావివ్వకుండా పరీక్షలను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా విజయవంతం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని డిఈఓకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, వైద్య శాఖ ఏఎన్ఎం తో పాటు విద్యార్థులకు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్షల విజయవంతానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. గత సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వరాదన్నారు. పరీక్షల నిర్ణీత సమయానికి ముందే అధికారులందరూ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా సమయం 15 నిమిషాల ముందు మాత్రమే క్వశ్చన్ పేపర్లను ఓపెన్ చేయాలన్నారు. మాస్ కాపీయింగ్ ప్రోత్సహించరాదని, మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహను ఆదర్శటౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతాం

### - రూ. 3.81 కోట్ల నిధులుతో సిసి రోడ్లు, మౌలిక వసతులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి, మార్చి 31ప్రభాతవార్త:**

రాజీవ్ స్వగృహను ఆదర్శ టౌన్ షిప్‌గా తీర్చిదిద్దుతామని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్ స్వగృహాలో రూ. 3.81 కోట్ల అంచనా నిధులుతో సిసి రోడ్లు, మౌలిక వసతుల నిర్మాణాలకు జరిగిన భూమిపూజలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. నాలుగు నెలల వ్యవధిలో ఈ పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులును ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి రాజీవ్ గృహాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులుతోనూ, గృహ యజమానులుతోనూ కులంకుశంగా చర్చించారు. సుమారు 4 కోట్ల నిధులుతో పార్క్, పాత రోడ్డు రెవెన్యువల్, సుందరీకరణ పనులను కూడా చేపడతామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. యాభై ఏడు ఎకరాలలో ఉన్న లేఔట్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. 147 ప్లాట్లు, పాతవి 7 ప్లాట్లను వేలం వేయాల్సి ఉందన్నారు. అటు జిల్లా కలెక్టరేట్, ఇటు ఎస్పీ కార్యాలయం మధ్యలో రాజీవ్ స్వగృహ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చెందుతుండడంపై రాజీవ్ స్వగృహ ఆనంద నిలయం గృహ యాజమానుల వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్‌బాషా, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, జడ్పీటిసి వెంకటేశ్వరరెడ్డి, బిసి నాయకులు పల్లవు రమేష్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, కోఅప్షన్ అయ్యవారురెడ్డి, కాంట్రాక్టర్ చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత పకడ్బందీగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

### - మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### - ప్రశాంత వాతావరణంలో పది పరీక్షల నిర్వహణకు సహకరించాలి



**రాయచోటి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాయచోటి పట్టణంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో పురుషోత్తంతో కలిసి మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 123 పరీక్ష కేంద్రాలలో 485 పాఠశాలల నఉంచి 11146 మంది బాలికలు, 11249 మంది బాలురు కలిపి మొత్తం 22,395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిఏపారు. 1260 మంది ఇన్విజిలేటర్లు, 123 మంది చీఫ్ సూపింటెండెంట్లు, 123 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులతో పాటు 6 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఇన్విజిలేటర్లు డిపార్ట్‌మెంట్ చీఫ్ సూపరింటెండెంట్లు అధికారులతో పాటు ఎవరూ కూడా పరీక్ష కేంనరదంలోకి సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణలో జరిగేలా అందరూ సహకరించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.45 గంటల వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజర్యే విద్యార్థులు ఉదయం 8.45 గంటలలోగా పరీక్ష కేంద్రంలోకి రావాలని సూచించారు. అలాగే డీఈవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని ఎవరికైనా ఏదైనా సమస్యలుంటే తెలపాలని ఆయన పేర్కొన్నారు.

## రైతాంగ లబ్ధి కోసం ప్రభుత్వం కృషి

### - చీనీ కొనుగోలు దుకాణాలను ప్రారంభించిన ఎంపీ అవినాష్‌రెడ్డి



**పులివెందుల రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :**

రైతాంగ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలకు నాంది పలుకుతూ వారి సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం అడుగులు వేయడం జరుగుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల మార్కెట్ యార్డులో నూతనంగా చీనీకొనుగోళ్ల కోసం నిర్మించిన దుకాణాలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్‌ఛైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పండించే పంటలలో చీనీ ప్రధానమైందన్నారు. పంట విక్రయానికి రైతులు ఇబ్బందులు పడకుండా, నష్టపోకుండా ఇక్కడ చీనీకాయల మార్కెట్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాపారులు రైతులు నష్టపోకుండా గిట్టుబాటుధర లభించేలా కొనుగోళ్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మార్కెట్ కమిటి సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

### ధ్వజ స్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న అడా ఛైర్మెన్ కుటుంబ సభ్యులు



**బద్వేలు అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద అగ్రహారంలో శుక్రవారం శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత రామచంద్ర స్వామి ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, కుంబాభిషేక మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, సతీమణి మాధవి, కుమారుడు భువనేష్, కుమార్తె స్వాతి, సింగసాని రవి కుమార్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ సీతారాముల ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని అగ్రహారంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషకరం అన్నారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామివారికి విశేష పూజలు నిర్వహించడం వలన సకాలంలో వర్షాలతో పాడి పంటలు అభివృద్ధి చెంది సస్య శ్యామలంగా ఉంటుందన్నారు. అనంతరం సింగసాని గురుమోహన్‌తో పాటు పలువురు నాయకులను గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఆవుల శివ కుమారి, 34వ వార్డు ఇన్‌ఛార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, 35వ వార్డు ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, సాయిరాం దొడ్ల డైరీ పార్లర్ అంజి, గనుమంతు బాబు, పిచ్చయ్య, వెంగయ్య, లద్దికం సురేష్, పగడాల కుమార్, నారాయణ, మంచా గురవయ్య, గుర్రయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డే లేదు!

### ఆర్డీవో ఆదేశాలు బేఖాతరు - విద్యా నగర్‌లో వేగంగా అక్రమ నిర్మాణాలు

### రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం - ప్రతి నిర్మాణానికి నోటీసులు పంపిన అధికారులు

### యధేచ్ఛగా నిర్మాణాలు

**బద్వేలు, మార్చి 31 ప్రభాతవార్త :**

పట్టణంలో ఎక్కడే గానీ అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, అలా చేపడితే వారిపై చర్యలు తప్పవని ఆర్డీవో ఆకుల వెంకట రమణ గత కొద్ది నెలలుగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ సిద్దవటం రోడ్‌లోని విద్యా నగర్ లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అంతే కాకుండా ఈ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని ఆదేశిస్తూ నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా భూములు కొనుగోలు చేసి ప్లాట్లు నిర్మించుకొని నిర్మాణాలు చేపట్టడం విరుద్ధం అని మొదటి నుండి సిద్దవటం రోడ్‌లోని బాకరాపేట పరిసర ప్రాంతాల్లో ఆర్డీవో ఆంక్షలు విధించారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన రోజు రోజుకూ ఆక్రమణలు పెరిగిపోవడమే గాక ఆర్డీవో ఆదేశాలు కూడా బేఖాతరు చేసి నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాలు జరుగుతున్నపుడు అధికారులు వెళ్ళి నిలిపివేస్తే మరుసటి రోజు యధావిధిగా చేపడుతున్నారు. ఈ అంశాన్ని ఆర్డీవో సీరియస్‌గా తీసుకొని బాకరాపేట పరిసర ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, చేపట్టిన ప్రతి నిర్మాణానికి నోటీసులు అంటించారు. ఆ నోటీసులను కూడా తొలగించి యధేచ్ఛగా నిర్మాణాలు చేపట్టడమేగాక ఈ స్థలాలు కొన్ని వివాదాస్పదంగా ఉండడం వలన వాటిలో నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని చెప్పినప్పటికీ అదే విధంగా చేపట్టడం జరుగుతోంది. భూములు ఇచ్చింది ఒకరికి, నిర్మాణాలు చేపట్టేది మరొకరా? అది కూడా డికేటిలో ఏ విధంగా భూములను ప్లాట్లుగా మార్చుకొని నిర్మాణాలు చేపడుతారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాకరాపేట పరిసర ప్రాంతాలన్నీ ఎరుకల బావి నుండి బయనపల్లె సబ్ స్టేషన్ వరకూ గతంలో పేద దళితులకు భూములు ఇచ్చారు. నేడు ఆ భూములన్నింటిని పలువురు నాయకులు కొనుగోలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చుకొని వాటిలో వేగంగా నిర్మాణాలు చేపట్టారు. గతంలో రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోయినా ప్రస్తుతం వచ్చిన ఆర్డీవో వాటన్నిటిపై నిఘా ఉంచి నిర్మాణాలను అడ్డుకున్నారు. కొనుగోలు చేసిన నేతలు మాకు హక్కు ఉంది, కొనుగోలు చేశాం, మా నిర్మాణాలను అడ్డుకునేందుకు లేదని కోర్టుకు కూడా వెళ్ళినట్లు తెలుస్తుంది. కానీ డికేటి భూముల్లో నిర్మాణాలు చేపట్టకూడదని, అలా చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటికే ఆర్డీవో ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇష్టానుసారంగా మళ్లీ వేగంగా నిర్మాణాలు జరుగుతుండడంతో శుక్రవారం ఆర్ఐ, విఆర్వో ఆ ప్రాంతానికి వెళ్ళి నిర్మాణాలు ఆపివేశారు. ఇది యధాతథంగా జరుగుతున్న ప్రక్రియ తప్ప, పూర్తిస్థాయిలో ఆపలేని పరిస్థితి ఏర్పడుతుంది. సెలవు దినాలలో వేగంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు పట్టణంలో యధేచ్ఛగా జరుగుతున్నాయి. విద్యా నగర్‌లోని నోబుల్ స్కూల్ పరిధిలో సర్వే నెంబర్ 1780/1 లో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలను కూడా కబ్జాదారులు వేగంగా ఆక్రమించడమేగాక అడ్డు వచ్చిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే అక్రమ కట్టడాలు ఎక్కువయ్యే అవకాశం లేకపోలేదని పలువురు మండి పడుతున్నారు.



వేగంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు.

## పశుసంవర్ధకశాఖ డీడీ డా.అచ్చెన్న హత్య దురదృష్టకరం

### - దోషులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదు

### - కడప పర్యటనలో ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

**కడప కార్పొరేషన్, మార్చి 31, ప్రభాతవార్త:**

పశుసంవర్ధకశాఖలో ఉన్నత స్థాయిలో అధికారి డా.అచ్చెన్నను అదే శాఖలో ఉన్న వారు హత్య చేయడం దుర్మార్గపు చర్య అని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. కులవివక్ష కారణంగానే అచ్చెన్నను హత్య చేశారని తెలిపారు. పశుసంవర్ధకశాఖ డీడీ అచ్చెన్న కేసుపై కమిషన్ సీరియర్‌గా ఉందన్నారు. హత్యతో ప్రమేయం ఉన్న ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎస్సీ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ శుక్రవారం కడపలో పర్యటించారు. పశుసంవర్ధకశాఖ డీడీ డా.అచ్చెన్న హత్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్, దిశా డీఎస్పీ వాసుదేవన్, కడప డీఎస్పీ శివారెడ్డిలు ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను కలిశారు. ఇటీవల జరిగిన పశుసంవర్ధకశాఖ డీడీ అచ్చెన్న హత్య కేసుకు సంబంధించి వివరాలు జిల్లా ఎస్పీని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. హత్యతో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ డా.అచ్చెన్న హత్య ఉదంతంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అచ్చెన్న కుటుంబ సభ్యులను కర్నూలులో కలిశానన్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన సమాచారాన్ని నోటు చేసుకున్నట్లు తెలిపారు. హత్య కేసులో విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందని పేర్కొన్నారు. అవసరమైతే సీబీఐ విచారణకు సిఫార్సు చేస్తామని కూడా తెలిపారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్, ఎస్సీ కమిషన్ మెంబర్ సుదర్శనం, పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు దాసరి సువర్ధ రాజు, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జువాజి ఫణీంద్ర కుమార్, కార్పొరేటర్ చెన్నయ్య, వైకాపా నేతలు శివ, చైతన్యలు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు ఆరోగ్య ప్రదాయిని : ఎంపిపి

కురబలకోట, మార్చి 31 ప్రభాతవార్త :



చిరుధాన్యాలు ఆరోగ్యవంతమైన మండల అధ్యక్షులు దస్తగిరిసాబ్ అన్నారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాదుల సంస్థ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సంయుక్తంగా మిల్లెట్‌ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు శ్రేయస్కరం అన్నారు. మిల్లెట్ ఆహార పదార్థాలు మహిళలు ఇంటివద్దనే తయారి అమ్మకాలు చేపట్టడం వల్ల ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మహిళలు చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులను తయారు చేసేందుకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తోందని ఆయన చెప్పారు. అనంతరం మహిళలు నిర్వహించిన చిరుధాన్యాల ఆహారపదార్థల ప్రదర్శనను వారు తిలకించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఏపిఎం నీరజ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, భద్రి, సయ్యద్‌బాషా, కమ్యూనిటి కోఆర్డినేటర్లు గ్రామసమాఖ్య మహిళా లీడర్లు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలి

కురబలకోట, మార్చి 31 ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్‌పై పట్టు సాధిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తిరుపతికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రవిచంద్ అన్నారు. శుక్రవారం మిట్స్ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ కేరీర్ బిల్డింగ్‌పై ఆయన గెస్టు లెక్చరర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కిల్స్‌లో నైపుణ్యత సాధిస్తే వృత్తిపరంగా ఎదిగేందుకు దోహదపడుతోందన్నారు. వ్యాపార పరస్పర సంప్రదింపులు, సమావేశాలు, ఇంటర్వ్యూల్లో మాట్లాడడం ప్రదర్శన వంటి అంశాల్లో విద్యార్థులు శ్రద్ద వహించాలన్నారు. కార్యక్రమంలో విబాగాదిపతి డాక్టర్ సమీనా, పురుషోత్తం విభాగాదిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ,మార్చి 31ప్రభాతవార్తః



మండలంలోని బాటవారిపల్లె గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎంపీపీ శ్రీదేవి రవికుమార్, ఎంపీడీఓ సీహెచ్ నారాయణ, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద బడుగు వర్గాల వారి అభివద్ధి కోసం నవ రత్నాలు పథకం ద్వారా పలు అభివద్ధి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి కుటుంబం లబ్ది పొందిందన్నారు. అంజనేయ వడ్డేపల్లె, కొత్తపల్లె, గరుడప్పగారిపల్లె, అక్కన్నగారికోట, దళితవాడ, కె.మాదిగపల్లె గ్రామాలలో గడపగడపకు తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ప్రభుత్వం ద్వారా వారికి అందవలసిన పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, అధికారులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## తాత్కాలిక ప్రాతిపదికన వ్యాయామ విద్య అధ్యాపకుడికి దరఖాస్తు చేసుకోవాలి

పీలేరు, మార్చి 31 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాత్కాలిక ప్రాతిపదికన వ్యాయామ విద్య అధ్యాపకుడిగా పని చేయుటకు దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు వ్యాయామ విద్యలో పీజీ కోర్సు ఎంపీఈడీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. సెట్, నెట్, ఎంఫిల్ లేదా పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## సర్పంచి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

పీలేరు, మార్చి 31 ప్రభాతవార్తః



పట్టణంలో వేసవి కాలంతో ప్రజలు దాహార్తిని తీర్చుకోవడం కోసం సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల క్రాసులో పోలీసు అవుట్‌పోస్టు వద్ద శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాధరెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వేసవితాపాన్ని తట్టుకోవడం కోసం క్రాసు రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, పెద్దోడు, మాజీ వైసీపీ నాయకులు హుమయూన్, ఆనందరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ వేలం పాటలో పెరిగిన ఆదాయం

బి.కొత్తకోట, మార్చి 31, ప్రభాతవార్త:

దినసరి మార్కెట్ వారపు సంత వేలం పాటలో నగర పంచాయతీకి ఆదాయం పెరిగింది. బి.కొత్తకోట నగర పంచాయతీకి చెందిన వారపు సంత, దినసరి మార్కెట్ 2023-24 వేలం పాటలు నగర పంచాయతీ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ అధ్యక్షతన వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటల్లో వారపు సంత హెచ్చు పాటదారుడైన అమ్రాన్ ఖాన్ రూ.15,2,760కి దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే రూ.7,10,760 అధికంగా ఆదాయం చేకూరినట్లు కమిషనర్ తెలిపారు. అలాగే దినసరి మార్కెట్‌కు రూ.1,46,320 పాటదారుడు దక్కించుకున్నాడు. ప్రైవేటు బస్టాండుకు పాటదారుడు ఎవరూ రానందున వాయిదా వేయడం జరిగిందని నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు. ఈ వేలం పాటలో నగర పంచాయతీ మేనేజర్ రమాదేవవి, నగర పంచాయతీ సిబ్బంది కిరణ్, ఆంజనేయులు, శ్రీనివాసులు, పాట దారులు పాల్గొన్నారు.

## 6వ తరగతి, ఇంటర్‌మొదటి సంవత్సరంకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

### – కెజిబివి ఎస్‌వో పుష్పలత

రామాపురం, మార్చి 31ప్రభాతవార్త:

రామాపురం మండల పరిధిలోని కస్తూరిభా బాలికల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి చేరు బాలికలు ఏప్రిల్ 27, 2023వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ఎస్‌వో పుష్పలత అన్నారు. బాలికలు 5వ తరగతి పూర్తై ఉండాలని, 6వ తరగతిలో ప్రవేశానికి, అలాగే ఏడాది పదవ తరగతి పాసైన బాలికలు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశంలో చేరుకోరు బాలికలు ఆన్‌లైన్ దరఖసాఉ్త చేసుకోవాలన్నారు. ఒక వేళ వాళ్లు చేసుకోలేదని పరిస్థితిలో ఉంటే బాలికలు తమ ఆధారాలతో పాఠశాలకు వెళ్తే పాఠశాల వారే ఆన్‌లైన్ చేస్తారని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మార్కెట్ పన్ను మినహాయింపుపై పండ్ల వ్యాపారుల హర్షం

### ఎమ్మెల్యేకి, వైస్ ఎంపిపి, తోట సాయిలకు కృతజ్ఞతలు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 31 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో వర్తక వ్యాపారులకు మార్కెట్ పన్ను లేకపోవడం పట్ల పండ్ల వ్యాపారుల సంఘం ఖాదర్‌వల్లి, బాబు, మోహన్, చంద్రలు ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎంతో ఖర్చుతో మార్కెట్ పన్నును కట్టి వ్యాపారం చేస్తున్నామని ఈ దఫా వ్యాపారుల పట్ల రాజకీయ నాయకులు చూపిన ఉదార స్వభావానికి నిత్యం వారిసేవలో వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, వారిని త్వరలో ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రైల్వేకోడూరు చరిత్రలో ఉపసర్పంచ్ తోట శివసాయి వ్యాపారుల పట్ల చూపుతున్న అభిమానం మరువరానిదని వారు అన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ హయాంలో మహిళలకు పెద్దపీట

### వైఎస్ఆర్ ఆసరాలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ముద్దనూరు మార్చి 31, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఫలితంగా మహిళలు అంచెలంచెలుగా ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ముదునూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైయస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. వందలాదిమంది స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్న ఈ కార్య క్రమానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే మహిళలు అంచలంచెలుగా ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారన్నారు. వైయస్సార్ ఆసరా ద్వారా కోట్లాది రూపాయలను మహిళలకు అందడం జరుగుతోందన్నారు. ఎన్నో విధాలుగా మహిళల అభివృద్ధికై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సేవలందిస్తున్నారు. ముదునూరు మాజీ మండలాధ్యక్షుడు కేవీ మునిరాజ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముద్దనూరు ఎంపీ డీవో వెంకటరమణారెడ్డి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ధనుంజయ, ఎర్ర గుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉమాదేవి, ముద్దనూరు మండలం ఉపాధ్య క్షులు రేణుక, పుష్పలత ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గురప్ప, పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

కడప వైవీయూ మార్చి 31, ప్రభాతవార్త



యోగివేమన విశ్వవిద్యాలయ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల జాతీయ సేవా పథకం - 7 ,8 ఆధ్వర్యంలో శివాజీ నగర్, వేలూరుపాడు లో నిర్వహించిన ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు శివాజినగర్ , వేలూరుపాడులో విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలు, ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణతో పాటు మొక్కలు నాటాలని చైతన్యం కలిగించార. ప్లాస్టిక్ వినియోగించవద్దని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిబిరాలు కొనసాగాయి. ముగింపు సందర్భంగా ప్రధాన ఆచార్యులు కె. కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించిన వాలంటీర్లను అభినందించారు.

## నేటి నుంచి వైవీయూకు ఒకపూట తరగతులు

కడప వైవీయూ మార్చి 31, ప్రభాతవార్త

తీవ్రమైన వేసవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల దృష్ట్యా యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల వేళలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఉదయం 8 నుంచి ఒంటిగంట వరకు ఉంటాయని విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు కె. కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయన్నారు. అన్ని శాఖల అధ్యాపకులు, విద్యార్థులు నిర్ణీత సమయాల్లో కళాశాలకు హాజరు కావాలని సూచించారు. కళాశాల బస్సు ఉదయం ఏడు గంటలకు సిపి బ్రౌన్ గ్రంథాలయం నుంచి బయలుదేరుతుందని తెలిపారు. కళాశాల కార్యాలయం, శాఖ కార్యాలయం పని వేళలు ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు యధావిధిగా కొనసాగుతాయన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ముగింపు కార్యక్రమం

కడప మార్చి 31, ప్రభాతవార్త



ప్రభుత్వ పురుషుల కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో జరిగినటువంటి ఏడు రోజుల స్పెషల్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహను కలిగించడానికి సమాజంలోని సమస్యలను తెలుసుకోవటానికి ఇటువంటి క్యాంపులు ఎంత గానో ఉపయోగపడతాయని తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి గారు మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్, నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు విద్యార్థుల కొరకు నిర్వ హిస్తున్నారని ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వలన విద్యార్థు లలో క్రమశిక్షణతో పాటు సమస్యలను గుర్తించుట, వాటిని ఏ విధంగా పరిష్కరించాలో తెలుసుకోవడం వీలవుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ శివా నందపురంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని అందులో భాగంగా విద్యార్థులలో ఆరోగ్యము పరిశుభ్రత అనే అంశాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం హెల్త్ క్యాంప్ ద్వారా రక్త వర్గాలు హిమోగ్లోబిన్ శాతాన్ని నిర్ధారించటం వీటితోపాటు పరిసరాల పరిశుభ్రత సహజ వనరుల సంరక్షణ కేంద్ర ప్రభుత్వ సర్వే ఉద్యోగం అధికారిక విద్య లేని విద్యార్థుల వివరాల సేకరణ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ క్యాంపు మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెలియ జేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ ద్వారా సర్టిఫికెట్ల ప్రధానం బెస్ట్ వాలంటీర్ సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి రవిశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు

## మధురానుభూతులను పంచుతున్న బోటింగ్ ప్రయాణం

కడప కార్పొరేషన్, మార్చి 31, ప్రభాతవార్త:



పర్యాటకులకు, ప్రకృతిని ఆరాధించే వారికి శిల్పారామం తీపి కబురు అందించింది. సాయంకాలపు సంధ్య వేళల్లో నీటిపై చిన్న పిల్లల విహారానికి బోటును ప్రవేశపెట్టింది. శుక్రవారం కడప శిల్పారామంలో చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ శ్యాంసుందర్‌రెడ్డి నూతన బోటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలు నీటిపై పడవ ప్రయాణం బాగుం టుందని తెలిపారు. ప్రయాణం పర్యాటకులకు మధురానుభూతులు పంచుతుందన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### – రాయచోటి పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి, డా.భాస్కర్‌రెడ్డి

రాయచోటి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:



శ్రీకృష్ణారెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు దేవేంద్ర రెడ్డి, జ్ఞానేంద్రరెడ్డిలు ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి డాక్టర్ భాస్కర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేసవిలో పలు సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారి దాహార్తిని తీర్చడమే లక్ష్యమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణికులు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని దాతలు తెలిపారు. ప్రజలకు సేవ చేయుటకు శ్రీకృష్ణారెడ్డి సేవా సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ముత్తూట్ ఆనంద్, బాల కొండారెడ్డి, శ్రీకృష్ణ ఇంటీరియర్ వర్క్స్ మేనేజర్ రెడ్డయ్య, ధరణి రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 31, ప్రభాతవార్త:



శ్రీరామ నవమిని పురస్కరించుకొని ప్రొద్దుటూరు ఆశ్రమంలో గ్రామోత్సవం శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టాభిరామునికి మహా సామ్రాజ్య పట్టాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించి నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ: ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 31ప్రభాతవార్త:





కలసపాడు మండలంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చెరుకూరి రవికుమార్ సహకారంతో శుక్రవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా కలసపాడు మండల ఎస్ఐ నాగమురళి రావడం జరిగింది. ఆయన చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు సామాగ్రి పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమురళీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు, ప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం పోరాడటమే కాకుండా సేవా కార్యక్రమాలలో కూడా ముందుటుందని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, క్రమశిక్షణతో మంచి చదువులతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఎస్ఎఫ్ఐ నాయ కులు శ్రీకాంత్, షాహిద్, సుమంత్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్‌పిసిఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

నందలూరు, మార్చి 31 ప్రభాతవార్త



నందలూరు మండలం పాటూరు గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం హ్యూమ న్‌రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా ఛైర్మన్ వి.డేవిడ్‌కళ్యాణ్‌రాజ్ వారి ప్రతినిధులు ఆధ్వర్యంలో నందలూరు మండలం ఎంపిపి మేడా విజయభాస్క ర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామగ్రి (రైటింగ్ ప్యాడ్, స్కేలు, పెన్నులు) ఇవ్వడం జరిగింది. పాంశాలలో ఉన్న విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. హ్యూమ న్‌రైట్స్ ప్రొటక్షనైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా ఛైర్మన్ డాక్టర్ వి.డేవిడ్ కళ్యాణ్‌రాజ్ ప్రతి విద్యార్థి రాబోయేది పరీక్షల సమయమని అందులో అందరూ బాగా కష్టపడి చదివి పరీక్షలు రాసి మంచి మార్కులతో పాసై పాఠశాలకు, తల్లిదండ్రులకు, తమ గ్రామానికి మంచిపేరు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మాధవిలత, ఉపాధ్యాయులు పి.మధుబాబు, షేక్‌షఫి వుల్లా, జి.శారదా పిడి, ఎం.సుష్మిత, హెచ్ఆర్‌పిసిఐ ముస్లిం సెల్ ఛైర్మన్ ఎస్.జుల్ఫీకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యసమాజం తలదించుకుంటోంది

### – మానవత్వం ఎటు వెళ్తోంది..

ఓబులవారిపల్లె, మార్చి 31, ప్రభాతవార్త:



ఈ సృష్టిలో తల్లిదండ్రుల కంటే ముఖ్యమైన వారు ఎవరూ ఉండరు తల్లి జన్మనిస్తే తండ్రి పునర్జన్మనిస్తే చేయి పట్టుకొని ప్రపంచాన్ని చూపిస్తాయి. అయితే ఇటీవల ఓ కన్న కొడుకు తన కన్న తల్లిని కడతేర్చి మద్యం తాగి గొంతు ఆరకపోయి మృతి చెందాడని నమ్మబలికిన ఉదంతం ఇటీవల ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లె పంచాయతీ పోలవాండ్లపల్లెలో చోటు చేసుకుంది. పోలీసులు మృతుడు తమ్ముడు నరసింహులు ఇచ్చిన సమాచారం మేరకు తన కన్న కొడుకు గుండ్రాతి శివప్రసాద్‌ను పోలీసులు తనదైన శైలిలో విచారించగా గుట్టు రట్టయింది. అయినప్పటికీ రీపోస్టు మార్టం చేసి రిపోర్టు వచ్చిన తరువాత వెంకటేశ్వర్లు(48)ను గొంతు నులిమి హత్య చేసినట్లు రావడంతో రైల్వేకోడూరు సీఐ విశ్వనాథరెడ్డి ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ముద్దాయి శివప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా మానవత్వం మంట కలుస్తోంది, సభ్యసమాజం తలదించుకుంటోందంటూ ప్రజలు వాపోతున్నారు. పోలీసుల వివరాల మేరకు మృతుడు తాయత్తులు వేసుకుంటూ పిల్లలకు మంత్రాలు చేస్తూ జీవనం సాగించే వాడని మద్యం మత్తులో తన కొడుకును మంత్రాలతో చంపుతానని బెదిరించడంతో కుమారుడు శివప్రసాద్ కారులో లక్ష్మినరసింహ స్వామి గుడి వద్దకు తీసుకెళ్లి చంపినట్లు పోలీసులు తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

పెద్దతిప్ప సముద్రం, మార్చి 31, ప్రభాతవార్త



గ్రామ ప్రజలకు వేసవి కాలం దాహార్తి తీర్చేందుకే త్రాగునీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సుబ్బిరెడ్డి తెలిపారు. పెద్ద తిప్ప సముద్రం మండలంలోని బూర్లపల్లి గ్రామపంచాయతీ ఆ గ్రామ రహదారి రోడ్డు మార్గాన సచివాలయం వద్ద శుక్రవారం రోజున సచివాలయాల సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి స్థానిక సర్పంచ్ బూచ్చి గారి సుబ్బిరెడ్డి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్ర కేంద్రానికి సందర్శించిన ప్రజలకు వడపప్పు పానకం అందజేశారు. అనంతరం సర్పంచ్ సుబ్బిరెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకు పెరగడంతో వివిధ పనులపై బయట ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడానికి తమ వంతు బాధ్యతగా ఈ చల్లని త్రాగునీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ సెక్రెటరీ మహబూబ్ బాషా. వీఆర్వో వరదరాజులు. సచివాలయ సిబ్బంది. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో సకల జన సంక్షేమం

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

సంబేపల్లె, మార్చి 31

ప్రభాతవార్త :



సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె మండలం గుణ్ణికుంట్ల 2వ సచివాలయ పరిధిలోని గురిగింజకుంట గ్రామం చిన్నపాపిరెడ్డిగారిపల్లె, దిన్నెపల్లె,మల్లూరు వాండ్లపల్లె, మాదిగపల్లె,నాయునివారిపల్లె లలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మి,సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, జెడ్ పి టి సి గొర్ల కవిత,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ రఘునాథ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి,అన్నారెడ్డి లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీకాంత్ రెడ్డి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరించారు. సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు.

## విశ్లేషణాత్మకమైన వార్తలు రాసే శ్రీనాథ్ రెడ్డి మృతి బాధాకరం

### ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి సంస్మరణ సభ



కడప కార్పొరేషన్, మార్చి 31 ప్రభాతవార్త :

పరిశోధనాత్మక వార్తలూ, రాజకీయ విశ్లేషణాత్మక వార్తలు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి రాసేవారని జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ హోం మంత్రి మైసూరా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తులసి రెడ్డి, జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్, ఎడిటర్ రామచంద్రరావులు అన్నారు. ఆయన వార్తలకూ, వ్యాసాలకూ, వ్యాఖ్యలకూ రాజకీయ నాయకులు విలువ నిచ్చేవారని గుర్తుచేశారు. ఏపీయూడబ్ల్యూజే మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ దేవి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి సంస్మరణ సభ శుక్రవారం కడప జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. శ్రీనాథ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆరోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. కడప జిల్లా సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె 1957 ఆగస్టు లో జన్మించారన్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఆంగ్ల సాహిత్యంలో శ్రీనాథ్ రెడ్డి పీజీ చేశారు. 1978లో 'ఆంధ్రప్రభ' బెంగుళూరు ఎడిషన్‌లో సబ్ ఎడిటర్ గా జాయిన్ అయ్యారు. 1980లో 'ఆంధ్రప్రభ', 'ఇండియన్ ఎక్స్ ప్రెస్' స్టాఫ్ రిపోర్టర్‌గా కడపలో ఆయన ఉద్యోగ జీవితం ప్రారంబించారు. అప్పటి నుండి విలేఖరిగా అత్యుత్తమ స్థాయిలో పని చేశారు. ఏపీయూడబ్ల్యూజే కడప జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అలాగే రాయలసీమ ఉద్యమంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, మైసూరారెడ్డి వంటి నేతలతో కలిసి పనిచేశారని పేర్కొన్నారు. 2019 నుంచి 2022 వరకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఆయన రాయలసీమ వెనుకబాటుకు సంబంధించి 'సెవెన్ రోడ్స్ జంక్షన్' పేరుతో కాలమ్స్ రాసేవారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడుగా సుమారు 20 సంవత్సరాలు, రాష్ట్ర శాఖ కార్యదర్శిగా మూడు సంవత్సరాలు పనిచేసి జర్నలిస్ట్‌లకు జిల్లాలో రక్షణ కవచంగా నిలిచారు. 1983 లో ప్రారంభమై 1989 వరకు కొనసాగిన రాయలసీమ ఉద్యమంలో ఆద్యంతం అత్యంత నిబద్ధతతో పని చేశారు. రాయలసీమ కరువు చరిత్రను, ప్రజల కడగండ్లను, సీమ నీటి అవసరాల గురించి ప్రపంచానికి చాటి చెప్పారు. సీమ ఉద్యమం లో ఆయన పాత్ర చరిత్ర మరవలేనిది. ఉద్యోగ విరమణ తరవాత ఆయన ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ గా మూడు సంవత్సరాలు పని చేసిన కాలములో విలేకర్ల వృత్తి నైపుణ్యాలను పెంచడానికి కృషి చేశారు. ఈ సంస్కరణ సభకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు రామసుబ్బారెడ్డి, రఘునాథ్ పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తున్న జగన్ సర్కార్

### – వైఎస్ఆర్‌సీపీ జిల్లా యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి

కడప కార్పొరేషన్, మార్చి 31, ప్రభాతవార్త:



కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అటువంటి గడ్డు పరిస్థితుల్లో ఏపీ ప్రజలకు సంక్షేమ ఫలాలను సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందించారని వైఎస్ఆర్ సీపీ జిల్లా యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట కోసం దేశంలో ఏ సీఎం చేయని విధంగా మహిళా సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. భావితరాలకు నాణ్యమైన చదువులను అందించాలన్న సదుద్దేశంతో నాడు-నేడుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశారని కొనియాడారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట కోసం మూడో విడత వైఎస్ఆర్ ఆసరా విడుదల చేయడంతో మహిళలు హర్షిస్తున్నారన్నారు. మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.

## మగబిడ్డకు జన్మనిచ్చిన మైనర్‌బాలిక

పెద్దతిప్ప సముద్రం మార్చి 31, ప్రభాతవార్త

అభం శుభం ఎరుగని 14 ఏళ్ల వయసున్న బాలికను ఓ ప్రబుద్ధుడు ప్రేమ పేరుతో లోపర్చుకున్నాడు ఫలితంగా ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న బాలిక శుక్రవారం బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మగబిడ్డకు జన్మనిచ్చింది. బాలిక కుటుంబ సభ్యులు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలానికి చెందిన కందుకూరు గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన మైనర్ (14) బాలికను ఇదే గ్రామానికి చెందిన కొత్తపల్లి రమణ కుమారుడు నరసింహులు (27)తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక మండలానికి చెందిన కందుకూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి రమణ కుమారుడు నరసింహులు (27) ప్రేమ పేరుతో లోబరుచుకుని శారీరకంగా కలిశాడు ఈ నేపథ్యంలో గురువారం రాత్రి బాలిక కడుపు నొప్పితో బాధపడు తుండగా కుటుంబ సభ్యులు హుటాహుటిన బి కొత్తకోట ప్రభుత్వ ఆసు పత్రి కి అంబులెన్స్ ద్వారా తరలించారు బాలికను పరీక్షించిన వైద్యులు నిండు గర్భిణీ అని నిర్ధారించుకొని ప్రసవం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేర కు ఫోకసో కేసును నమోదు చేసినట్లు ఎస్సై మధు రామచంద్రుడు తెలిపారు.

## గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1200 మందికి మజ్జిగ వితరణ

బద్వేలు అర్బన్, మార్చి 31

ప్రభాతవార్త :



వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4 సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రజల దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేస్తూ వారి దాతృత్వాన్ని చాటుకోవడం జరుగుతుంది. శ్రీరామ నవమి సందర్భంగా గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొలపర్తి హేమంత్ గుప్తా, డైరెక్టర్ కొలపర్తి జీవన్ కుమార్ మరియు ముంతల సురేష్‌ల ఆధ్వర్యంలో సుమారు 1200 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హేమంత్ గుప్తా మాట్లాడుతూ ప్రతి వేసవి కాలాని న్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీరే చ్చ విధంగా మా పెద్ద నాన్న, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కీ॥శే॥ కొలపర్తి సూర్యనారాయణ గుప్తా జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోవు రోజులలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మా ఫౌండేషన్ తరుపున అనేకం చేపట్టడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలపర్తి బద్రి నారాయణ, కొలపర్తి అశ్విత, మేఘన, దేవతి వెంకట సుబ్బారావు, కొలపర్తి శివరామ కృష్ణ, తేజ సాయి వర్ధన్, సిద్ధార్థ్, సిబ్బంది సుబ్బరాయుడు, నాగరాజ, ఓబయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దళిత గర్జనను జయప్రదం చేయండి

### - మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి

బద్వేలు అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త :



మాల మహాసేన ఆధ్వర్యంలో ఈ నెల 14వ తారీఖున ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో జరగబోవు దళిత గర్జనను విజయవంతం చేయాలని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం, అభివృద్ధి కోసం చేపడుతున్న దళిత గర్జనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఐక్యంగా ఉండాలని, ఏలూరులో జరిగే ఇండోర్ స్టేడియంలో బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనం నరసింహులు, ముని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కారానికి సహకరించండి

### కౌన్సిల్‌మీట్‌లో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :



ప్రజాసమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లు, అధికారులు సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శుక్రవారం కౌన్సిల్‌హాలులో మున్సిపల్ కౌన్సిల్ సాదారణ సమావేశం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి మాట్లాడతూ అజెండాలో పేర్కొన్న అంశా లన్నింటిని నెరవేర్చాలన్నారు. గత ప్రభుత్వం తరహాలో కాకుండా వైకాపా ప్రభుత్వ హాయాంలో కార్మికులకు పెద్దపీట వేయాలన్నారు. సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలన్నారు. అనంతరం అజెండాలో పేర్కొన్న అంశాలన్నీ కౌన్సిలర్లు ఏకగ్రీవం గా ఆమోదించారు. కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, డిఈ శిరీష, మున్సిపల్ రెండవ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ధర్నా

### కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకోవడానికి యత్నం

మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కౌన్సిల్ సమా వేశాన్ని అడ్డుకోవడానికి కార్మికులు యత్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిం చడంలో అధికారులు విఫలం చెందారన్నారు. మూడేళ్ళుగా సమస్యలు విన్న విస్తున్నా పట్టించుకోలేదన్నారు. కార్మికులు అందరికి ఇంటిస్థలాలు ఇవ్వాలని, స్వీపర్లందరికి సమానంగా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాంభశివ, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, మధు, నాగరాజు, భాగ్యమ్మ, రత్నమ్మ, వాసు, పృధ్విరాజ్, వరప్రసాద్, గోపాల్, రవి, మాదవి, శివమ్మలు పాల్గొని సమస్యలపై ఛైర్‌పర్సన్, కమీషనర్‌లకు వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెండవ పట్టణ సిఐ మురళీ క్రిష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :



కార్మిక, కర్షక హక్కులకై మార్చ్ పార్ల మెంటులో పాల్గొనాలని, కేంద్ర ప్రభు త్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడానికి సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, టి.హరేంద్రశర్మ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి ప్రసాద్, వెంకటేష్, అశోక్. సుబ్రమణ్యం, అంజాద్‌బాషా, మల్లన్న, నాగరాజు, జబీబుల్లా పాల్గొన్నారు.

## ఆస్థిపన్ను వసూళ్ళలో మదనపల్లె మున్సిపాలిటి టాప్

### కమిషనర్‌ను అభినందించిన ఉన్నతాధికారులు

మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :



మున్సిపల్ ఆస్థిపన్నుల వసూళ్ళలో అన్నమయ్య జిల్లాలోనే మదనపల్లె మున్సిపాలిటి ముం దుంజలో నిలిచింది. సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె పట్టణంలో 35 వార్డుల్లోనూ 25,325 అసెసి మెంట్లు ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.19.85 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా మార్చి 31నాటికి రూ.15.59 కోట్లు వసూలు చేసి జిల్లాల్లోనే టాఫర్‌గా నిలిచింది. ఇక రాయచోటి మున్సిపాలిటిలో 25,565 అసిసెమెంట్లు గానూ రూ.8.47కోట్లు ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.5.89కోట్లు వసూలు చేశారు. రాజంపేట మున్సిపాలిటిలో 10,859 అసిసె మెంట్లుగానూ రూ.2.80కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.2.66కోట్లు వసూలు చేశారు. బి.కొత్తకోట మున్సిపాలిటిలో 6,946 అసిసె మెంట్లుగానూ, రూ. 2.58కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.1.10కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఆస్థిపన్ను వసూళ్ళులో మదనపల్లె మున్సిపల్ కమీషనర్ ప్రమీళ చూపిన చొరవ వల్ల జిల్లాలోనే టాపర్‌గా నిలిచారు. రెవెన్యూ, సచివాలయ, మెప్మా ఉద్యోగుల సమన్వయంతో ఆస్తి పన్ను వసూళ్ళులో శ్రద్ధ వహించడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా మదనపల్లె మున్సిపాలిటిలో అత్యధికంగా ఆస్థిపన్ను వసూలు అయ్యింది. కమిషనర్ ప్రమీళను మున్సిపల్ ఉన్నతాధికారులు అభినందించారు. రాజంపేట మున్సిపాలిటిలో అసెస్‌మెంట్లు తక్కువగా ఉండడం, డిమాండ్ తక్కువగా ఉండడం వల్ల ఆస్థిపన్ను వసూళ్ళులో వీరుకూడా జిల్లాలో ముందుంజలో నిలిచారు. జిల్లాలోనే మదనపల్లె మున్సిపాలిటిలో అత్యధికంగా అసిసెమెంట్లు ఉండడం, డిమాండ్ ఎక్కువగా ఉండడం, డిమాండ్ తగ్గట్లుగా పన్నులు వసూలు చేయడంలో మదనపల్లె మున్సిపాలిటి ముందుంజలో నిలిచింది.

## వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం

రామసముద్రం, మార్చి 31 ప్రభాతవార్త :

మండలంలోని ఆర్‌నడింపల్లె పంచాయితీ జంగాలపల్లెలో వెలసిన రామాలయంలో వైభవంగా కళ్యాణోత్స వం జరిగింది. ఈ కళ్యాణోత్సవంకు గ్రామపెద్దలు, సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈపట్టాభిషేకం తిలకించడానికి కర్నా టక, తమిళనాడునుంచి తిరునాళ్ళకు వచ్చిన భక్తులకు దేవుని దర్శనం చేయించి తీర్థప్రసాదలు అఆందజేశారు. కార్యక్రమంలో భక్తాదులు, పూజారులు పాల్గొన్నారు.

## చిరుత సంచారం ...గ్రామస్థుల్లో అలజడి

రామసముద్రం, మార్చి 31 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం మూగవాడి కొత్తూరు కౌండిన్యనది కాలువ సమీపాన చిరుత సంచారం చేస్తుండడంతో గ్రామస్థులో కలకలం రేపింది. ఇద్దరు ద్విచక్రవాహనంపై పుంగనూరుకు వెలుతుండగా చిరుత రోడ్డు దాటిన విషయాన్ని గమనించి గ్రామస్థులకు తెలిపారు. దీంతో పరిసర ప్రాంత రైతులు భయాందోళనకు గురై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీశాఖ అధికారి కిరణ్‌కుమార్ చిరుత పాదముద్రలను పరిశీలించారు.

## మదనపల్లెలో జోరందుకున్న భూ వివాదాలు

మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త:

అన్నమయ్యజిల్లా మదనపల్లెలో రోజు రోజుకు భూ వివాదాలు జోరందుకొంటున్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్‌లతో కోట్లు దండుకొంటున్నారు. పట్టణ శివార్లలోని ప్రైవేటు భూముల వివాదం రోజు రోజుకూ ముదురుతోంది. భూములకు అసలైన వారసులు ఉండగానే మూడో వ్యక్తి వచ్చి ఆ భూములను ఇతరులకు విక్రయించడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించిన ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మదనపల్లె మండలం పొన్నేటిపాలెం పంచాయితీ పరిధిలోని ఓ సర్వేనెంబర్‌లో పెంచుపాడు రోడ్డుకు చెందిన ఓ మహిళకు 7.5ఎకరాల భూమిని వారసులు అనుభవించేలా అగ్రిమెంటురాసి ఇచ్చింది. అప్పటి నుంచి ఈ భూమి కోర్టు వివాదంలో ఉండడంతో భూమిని పట్టించుకోలేదు. ఇటీవల మదనపల్లె చుట్టుపక్కల కుంట స్థలం రూ.20నుంచి 30లక్షల వరకు ధరలు పలుకుతుండడంతో కొందరు ఆ మహిళ భూమిలోనుంచి 4ఎకరాలను ఆక్రమించుకొన్నారు. ఆక్రమించిన భూమిని నలుగురు వ్యక్తులకు విక్రయించారు. ఈ భూమిని తిరుపతి జాల్లాలోని ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిసింది. దీంతో ఆ మహిళ వారసులు జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. దీనిపై సమగ్రంగా విచారించి బాధితులకు న్యాయం చేయాలని మండల అధికారులకు సూచినలిచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు.

## బురకాయలకోటలో సివిల్ రైట్స్ డే

ములకల చెరువు, మార్చి 31, ప్రభాతవార్త:



ములకల చెరువు మండలంలోని బురకాయలకోట పంచాయతీ బోయమాల పల్లిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ రైట్స్ డే డిప్యూటీ తహసీల్దార్ ఎస్.ప్రదీప్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ రైట్స్ దేని మండల గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టం వస్తుందని, పథకాల అమలులో సత్వర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ, వీఆర్వోలు చంద్రశేఖర్, మహేష్, గ్రామ మహిళా పోలీసు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ములకల చెరువు, మార్చి 31, ప్రభాతవార్త:



రైతులకు మద్దతు పలకడానికి వెళ్తే దాడులు చేయడం దారుణమని బీజేపీ రాష్ట్ర సహకార సెల్ కన్వీనర్ బి.గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో సుమారు 1200 రోజుల నుంచి రాజధాని కోసం దీక్షగా పోరాడుతున్న రైతులకు శుక్రవారం మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై వైకాపా గూండాలు దాడి చేయడం వైఎస్ఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసీపీ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. అమరావతి రాజధాని కోసం పోరాటం చేస్తున్న రైతులు పరామర్శించేందుకు వెళ్లిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మంగరాజు, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఫరీద్‌బాబు, మండల అధ్యక్షుడు పి.వి.జయరామిరెడ్డి, వ్యాపార సెల్‌కన్వీనర్ ద్వారకనాథ్ పాల్గొన్నారు.

## మహిళ ఆచూకీ లభ్యం



ప్రొద్దుటూరు క్రైం, మార్చి 31, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు టౌన్ మోడంపల్లెలో నివాసం ఉంటున్న దొనసానిపల్లె వెంకట సుబ్బమ్మ (32)ను తన భర్త శ్రీరాములతో గొడవపడి గురువారం ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటనతో తన భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి టుటౌన్ సీఐ ఇబ్రహీం తనిఖీ నిర్వహించారు. తన సిబ్బంది 24 గంటల్లోపే మహిళ ఆచూకీ కనుగొన్నామని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మిస్సింగ్ అయిన సుబ్బమ్మ తన పిల్లలతో అహోబిలంలో ఉన్నట్లు సమాచారం రావడంతో తీసుకొచ్చి ఫిర్యాది అయిన నారాయణమ్మకు అప్పగించడం జరిగిందన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బంది బాబాఫక్రుద్దీన్, రామాం జనేయులు, కానిస్టేబుల్‌ను సీఐ ఇబ్రహీం అభినందించారు.

## సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా

పెద్దమండ్యం మార్చి 31 ప్రభాతవార్త



మండలంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు పని తీరుపై మండల కార్యదర్శుల సమావేశం శుక్రవారం ఎంపిడివో శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. మండలంలో అభివృద్ధి సంక్షేమంపై ఆరా తీశారు. గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్నులు వందశాతం సాధించారని,వైఎస్సార్‌ఆసరాకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్‌సర్వే, ఎస్‌డిజిసర్వే వంద శాతం జరిపించాలని సూచించారు. సిఆర్‌యాప్, ఇన్సపెక్షన్, డబ్యూఈఏ, మహిళా పోలీస్ ఈఏలు క్రమం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు,ఈవోఆర్డీ జనార్ధన పాల్గొన్నారు.

## పల్లవోలు పంచాయతీ గ్రేడ్-5 కార్యదర్శి సస్పెండ్

కలికిరి, మార్చి 31 ప్రభాతవార్త :



మండలంలోని పల్లవోలు పంచా యతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ గ్రేడ్-5 కార్యదర్శి విష్ణు కావ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ గిరీషా ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయితీకార్యదర్శి విష్ణుకావ్య విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, ప్రభుత్వం అమల చేస్తున్న సంక్షేమ పథకాలు అందించక పోవడం, సమస్యలపై పంచాయితీ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అసభ్యకరంగా మాట్లాడడంపై స్థానిక ప్రజలు, పంచాయితీ సర్పంచ్ సైతం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయితీ కార్యదర్శి విష్ణుకావ్యపై జిల్లాకలెక్టర్ సమగ్ర విచారణ జరిపించడం ఆ విచారణలో ఆమె తీరు వాస్తవమని తేలడంతో కార్యదర్శిని సస్పెండ్ చేశారు. ఆమె స్థానంలో మరొక్క అధికారిణి నియమించుకోవాలని కలెక్టర్ గిరీషా ఎంపిడిఓ గంగయ్యను ఆదేశించారు.

## ఆయుస్మాన్ హెల్త్ ఐడి తప్పనిసరి

### డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

కలికిరి, మార్చి 31 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి పౌరునికి ఆయుస్మాన్‌భారత్ హెల్త్ అకౌంటు తప్పనిసరి అని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్యమిషన్ పర్యవేక్షణాధికారి డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉర్దూపాఠశాలలో చిన్నపిల్లల ఆదార్ నమోదు కోసం ఏర్పాటు చేసిన నమోదు కార్యక్రమాన్ని డిపి ఎంఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయు స్మాన్ భారత్ హెల్త్ అకౌంటు ఐడికి ఆధార్‌కార్డునెంబర్‌ను లింకుచేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిగతులు నమోదు అవుతాయని వారు ఆరోగ్యపరిస్థితులు వారే తెలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి ప్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 104వాహనం ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారిణి క్యావగంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ కార్యదర్శి

కలికిరి, మార్చి 31 ప్రభాతవార్త :



రంజాన్ పండగ సందర్భంగా కలకడలో ముస్లిం మైనార్టీ నాయకులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్‌ను ఆహ్వానించడంతో ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం మత పెద్దలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కరీముల్లా, జిలాని, ఇమ్రాన్, ఖాజా, అబ్బాస్, సుబహాన్, మునాఫ్, జాఫర్, సిరాజ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

పీలేరు, మార్చి 31 ప్రభాతవార్తః



స్థానిక బస్టాండు ప్రాంగణంలో వేసవికాలం కారణంగా ప్రజలు దాహార్తికి అలమటించకుండా ప్రయాణికుల సౌకర్యా ర్థం శుక్రవారం జనం మనం సేవా సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని డీఎం బండ్లకుమార్, సీఐ ధనుంజయ ప్రారంభించారు. కార్యక్రమంలో హుస్సేన్, రెడ్డిబాషా, జిలాని బాషా, బుక్‌స్టాల్ రమణ సురేష్, సొసైటీ ఉపాధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

## పుత్తా సమక్షంలో వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

### - పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, మార్చి 31, ప్రభాతవార్త:



కమలాపురం మండలం గొల్లపల్లె గ్రామ పంచాయతీలో టీడీపీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డికి ఘన స్వాగతం పలికిన జంబాపురం పంచాయతీ గొల్లపల్లె, నందిమ్మాపల్లి, జె.కొత్తపల్లె గ్రామస్థులు అనంతరం పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. గొల్లపల్లె గంగిరెడ్డిని గంగాధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, శివారెడ్డి, హనుమంత్ రెడ్డి, కిట్టయ్య, శివశంకర్, నరేష్, ప్రతాప్‌రెడ్డి, జి.నాగేం ద్రారెడ్డి, మహిళలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం 30 కుటుంబాలను స్వయంగా పుత్తా తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పర్తిలో బండలాగుడు పోటీలు

### ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు

కడప వైద్యవిభాగం, మార్చి 31, ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా కడప నగర శివారులోని కొప్పర్తిలో బండ లాగుడు పోటీలు జరిగాయి. ఈ పోటీ లను కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్ రెడ్డి ప్రారంభించారు. గెలుపొందిన వృషభరాజుల యజమానులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయన చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు రాజోలి వీరారెడ్డి, సత్యాగ్రీన్ సిటీ భవనాసి సత్యనారాయణ హాజరయ్యారు. కార్యక్రమాలు కార్యనిర్వాహక ఆర్గనైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీరాములురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.

## శ్రీ సీతారాములు గ్రామోత్సవం

కడప వైద్యవిభాగం, మార్చి 31, ప్రభాతవార్త:



కడప నగర శివార్లలోని సబ్ జైలు పక్కన శ్రీరాంనగర్‌లో వెలసిన శ్రీ సీతా రామ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతాకోదండ రామ స్వామిల కల్యాణం ఆలయ ధర్మకర్త దేరంగుల శీను (సింహాద్రి) ఆధ్వర్యంలో వేద పండితులు అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణం అనంతరం ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో టి.వేణుగోపాల్, శ్రీరామనగర్ భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త దేరంగుల శ్రీను, వేణుగోపాల్ మాట్లాడుతూ శ్రీరామ్‌నగర్ ఏర్పాటై 40 సంవత్సరాలుగా శ్రీ సీతారాముల ఆశీస్సులతో దినదినాభివృద్ధి చెందుతూ ఉందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

కడప వైద్యవిభాగం, మార్చి 31, ప్రభాతవార్త:



కడప నగరంలోని భవాని నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల కె2 విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఐఎన్‌టీఎస్ఓలో మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, కన్సోలేషన్, ప్రత్యేక బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం రమణయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రెడ్డి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదిలో మంచి ఫలితాలు సాధిస్తే ఉన్నత శిఖరాలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 31, ప్రభాతవార్త:



ఏప్రిల్ 3 నుంచి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఏపీ మోడ ల్ స్కూలు ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ని రోజులు బాగా కష్టపడి చదువుకున్నా మన భవిష్యత్తు పరీక్షల ద్వారా వెలికి తీయవచ్చని ప్రతి ఒక్కరూ సంవత్సరం పాటు కష్టపడిన ఫలితం కోసం కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం వంట ఏజెన్సీ ఆంజనే యులు 82 మంది విద్యార్థు లకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జంగ్దేవగం, శివశంకర్‌రెడ్డి, నాగయ్య, నిత్యపూజయ్య, సుధాకర్, శ్రీనివాసులు, సుజాత, విజయకుమారి, విజయ, శ్రీకళ, ప్రసాద్, భారతి, పీడీ సోమశేఖర్ నాయక్, సుధీర్ కుమార్, రసూల్, ఆషీఫా, సోనియా పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, మార్చి 31, ప్రభాతవార్త:

కడప నగరం ఆజాద్‌నగర్‌లో ఉన్న ముక్తియార్ విద్యా సంస్థలలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్ట రీత్యా నేరమని, వన్‌స్టాఫ్ క్రైసిస్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ టీంలో 13 మంది సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందని ఈ టీం జిల్లా వ్యాప్తంగా హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బొండెడ్ లేబర్‌పై పని చేస్తుందన్నారు. ఈ టీం జిల్లా వ్యాప్తంగా ఆవేర్‌నెస్ క్యాంపులు నిర్వహిస్తూ బాధితులను గుర్తించి వారికి తగిన న్యాయ సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టీం లక్ష్యం హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బొండెడ్ లేబర్ అంశాలను వివరించడమన్నారు. వెట్టి చాకిరి పని విధానం నిర్మూలిద్దాం, ఉచిత న్యాయ సహాయం టోల్ ఫ్రీ నెంబరు 1098, బాల్య వివాహాలు, ర్యాగింగ్, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో వన్ స్టాఫ్ క్రైసిస్ టీం మెంబర్లు న్యాయవాది చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాసులు, దిశా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌లు మురళీమోహన్, లక్ష్మీదేవి, ప్రిన్సిపల్ మౌనిష, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కమలాపురం, మార్చి 31, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని రామనగర్‌లో గురువారం నరసింహులకు చెందిన ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. ఆ కాలనీ వాసులు, కుటుం సభ్యులు వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని రామనగర్, ఎద్దుల బండి తోలుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రాత్రి ఇంటి బయట నిదురించడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూడిద అయినట్లు బాధితుడు వాపో యాడు. ఫ్రిజ్, టీవీ, దుస్తులు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలి దగ్ధమయ్యా యన్నారు. ఈ మేరకు రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల కట్టు బట్టలతో బయట పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితుడు నరసింహులు బోరున విలపించాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఆశా కార్యకర్త పదవీ విరమణ

ఖాజీపేట మార్చి 31, ప్రభాతవార్త



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాజీపేట రెండవ సచివాలయం పరిధిలో గల సుంకేసుల మెయిన్ గ్రామంలో ఆశా కార్యకర్తగా పని చేస్తున్న కే.లక్ష్మీదేవి 60 సంవత్సరాలు పూర్తయినందు వలన ఈరోజు ఆమె పదవి విరమణ చేశారని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్. ముబీన్, ఆశ నోడల్ అధికారి అరుణకుమారి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆశ కార్యకర్తగా పనిచేస్తున్న కె లక్ష్మీదేవి పదవీ విరమణ చేసిన సందర్భంగా డాక్టర్లు, సూపర్వైజర్లు,ఆశా కార్యకర్తలు పూలమాలతో మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆశా కార్యకర్త లక్ష్మీదేవి మాట్లాడుతూ నేను 2006వ సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు ఆశ కార్యకర్తగా పనిచేసి పలు మండలాధికారులు, జిల్లా అధికారులతో మన్ననలు పొందానని ఇప్పుడు పని చేస్తున్న ఆశా కార్యకర్తలు కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె తెలి పారు. ఈ సన్మాన సభలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య మాట్లాడుతూ లక్ష్మీదేవి ఆయురారోగ్యాలతో, పిల్లా పాపలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అయేషా సుల్తానా, మండల ఆరోగ్య విస్తరణ అధికా రులు మాచనూరు రాఘవయ్య, బి నాగభూషణం, సిహెచ్ఓ వెంకటసుబ్బమ్మ , ఆశ నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్వైజర్స్ సునీల్ కుమార్, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ వేలంపాటలో అవకతవకలు

ఖాజీపేట మార్చి 31, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం పంచాయతీ లో పంచాయతీకి సంబంధించిన రూములు, టోల్ గేట్లు వేలంపాట నిర్వహణ పలుదపాలుగా వాయిదా పడుతూ వస్తూ ఎట్టకేలకు మంగళవారం నాడు వేలంపాట నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు పంచాయతీ వేలంపాటలకు పత్రిక ప్రకటనలతో పాటు ప్రచార మాధ్యమాల ద్వారా తెలియజేశారు. ఖాజీపేట పంచాయతీలో మాత్రం పత్రికా ప్రకటన గాని ఏటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఎవరికి తెలియకుండా వేలంపాట నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన వేలంలో టోల్గేట్‌కు సంబంధించిన పాటను రెండులక్షల 15 వేలకు గత లబ్దిదారుడు మళ్ళీ దక్కించుకోగా మిగతా రూముల విషయాలకు వస్తే పోటీ లేకుండా గతంలో ఉన్న లబ్దిదారులకు ఇవ్వడం విశేషం. పోయిన ఏడాది నిర్వహించిన వేలంపాట అత్య ధికంగా 2,80,000 దక్కించుకోగా ఈసారి 2,15,000 లబ్దిదారుడు దక్కిం చుకోవడం కోసమెరుపు. ఈ వ్యవహారం వెనుక పంచాయతీ అధికారుల హస్తం ఉందని రాజకీయ నాయకుల వత్తిళ్లు కూడా కారణం కావచ్చని పంచాయితీని ఆదాయ మార్గంలో నడపాల్సిన వీళ్లే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం పలు విమర్శలకు తావిస్తోంది.

## సత్యకుమార్ వాహనంపై రాళ్లదాడి ఆటవిక చర్య

### జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త

అమరావతిలోని మండడిలో అమరావతి రాజధానిగా కొనసాగించాలని 1200 రోజులగా దీక్ష చేస్తున్న రైతులకు మద్దతుగా వెళ్లి ఇక్కడి రైతులకు మద్దతుగా బిజెపి ఉంటుందని తెలిపినందుకు బిజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పై రాళ్ల దాడి చేయడం చూస్తుంటే అసలు మనం ప్రజాస్వామ్యంలో లేక అటవిక పాలనలో ఉన్నమా సందేహంగా ఉందన్నారు జనసేన పార్టీ నాయకుడు మాదాసి మురళి.ఈ దాడిని జనసేన పార్టీ కండిస్తుందన్నరు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరువృతం కాకుండ చూసు కోవాలని ప్రభుత్వాని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం

ప్రొద్దుటూరుఅర్బన్ మార్చి 31, ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానములో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలోని అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పట్టాభిషేక మహోత్సవాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అండ్ ఈవో శంకర బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముందుగా అభయ వరద రామ చంద్ర స్వామీ మండప పూజ దీక్షా మూలమంత్ర హోమములు, స్వామికి స్నపన తిరుమంజన సేవ, సామ్రాజ్య పట్టాభిషేకం, బహువిధ పుష్ప సహస్ర నామార్చన, మహా పూర్ణాహుతి కార్యక్రమములు ఉభయ దాతలు ఆలయ మాజీ చైర్మన్ శెట్టి పల్లి రాంప్రసాద్ రెడ్డి వారి తల్లి జ్ఞాపకార్థము కుటుంబ సభ్యులచే ఘనంగా నిర్వహించారు.

## ఒంటిపూట బడి వెంటనే ప్రకటించాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 31, ప్రభాతవార్త:

ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో పాఠశాలలకు ఒంటిపూట బడులను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కడప నగరంలోని ఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ అకాడమిక్ క్యాలెండర్‌లో మార్చి 2వ వారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని నిబంధనలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలు తుంగలో తొక్కి కేవలం ఉపాధ్యాయులపై కక్షతో ఒంటి పూట బడులను ప్రకటించకుండా విద్యార్థినీ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. మార్చి మొదటి వారం నుంచే ఎండల తీవ్రత పెరిగిన పరిస్థితి. దీని ద్వారా విద్యార్థులకు వడదెబ్బ కొట్టే ప్రమాదం ఉందని వారు వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తీవ్రతరమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఒంటిపూట బడులను ప్రకటించాలని లేకుంటే వడదెబ్బకు విద్యార్థులు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి మురళీ, నాయకులు వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఒకటి నుంచి ఇంటర్మీడియట్ పేపర్ల మూల్యాంకనం

కడప ఎడ్యుకేషన్, మార్చి 31, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో నిర్వహించనున్నారు. మొదటి విడతలో తెలుగు, హిందీ, ఆంగ్లం, గణిత శాస్త్రం, పౌరశాస్త్రం ప్రారంభిస్తారు. 2వ విడతలో 3వ తేదీన భౌతిక శాస్త్రం, అర్థశాస్త్రం నిర్వహిస్తారు. 3వ విడతలో 5వ తేదీన రసాయన రసాయన శాస్త్రం, చరిత్ర ప్రారంభం అవుతాయి. 4వ విడతలో 8వ తేదీన వృక్ష, జంతు, వాణిజ్య శాస్త్రాలు ప్రారంభం అవుతాయి. బోర్డు ఉత్తర్వులు అందిన సంబంధిత అధ్యాపక సిబ్బంది మూల్యాంకనానికి తప్పక హాజరు కావాలని హాజరు కాని వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడమే కాక సంబంధిత కళాశాలలకు జరిమానా విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రమణరాజు తెలిపారు. మూల్యాంకన కేంద్రంలోనికి సెల్‌ఫోన్లు అనుమతించడం జరగదని మూల్యాంకనానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## సీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

కడప వైద్యవిభాగం, మార్చి 31, ప్రభాతవార్త:



కడప నగరానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు సీఎస్ ట్రస్ట్ అధికారి సీఎస్ ఫజల్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశా రు. ఇందులో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఐ. గౌస్‌పీర్ పాల్గొ న్నా రు. ప్రతి రంజాన్ నెలలో సీఎస్ ట్రస్ట్ నాయకులు ఫజల్ ముస్లింలకు ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు, అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో యూఎంఎఫ్ నాయకులు రఫీక్, అష్రఫ్, గౌస్‌ఖాన్ పాల్గొన్నారు.

# రాయచోటి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డి గెలుపు

**రాయచోటి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:**



శుక్రవారం జరిగిన రాయచోటి న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో సీనియర్ న్యాయవాధి కె.నాగిరెడ్డి అధ్యక్షుడిగా గెలిచారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో 72 ఓట్లకు నాగింరెడ్డికి 42 వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి రామాంజేయులు, నాగమల్లుకు సమాన ఓట్లు రావడంతో తలో ఆరు నెలలు ప్రధాన కార్యదర్శిగా ఉండేటట్లుగా ఒప్పందం కుదిరింది. ఉపాధ్యక్షుడిగా పగడాల శ్రీనివాసులు, ట్రెజరర్‌గా వీరభద్రయ్య, స్పోర్ట్స్ కార్యదర్శిగా సిద్దయ్య, లైబ్రరీ సెక్రటరీగా రమణమూర్తి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు.

**న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు పాటుపడతా : అధ్యక్షుడు నాగిరెడ్డి**



రాయచోటి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత విలేకరులతో కె.నాగిరెడ్డి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో చాలా మంది న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి హక్కుల సాధన కోసం నాపై బాధ్యత ఉంచినందుకు నిర్విరామంగా కృషి చేసి న్యాయం చేస్తానని న్యాయవాదులందరికీ హామీ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో న్యాయవాదులపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని న్యాయవాదులు పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తేవడానికి కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల్లో 80% వరకు ఇప్పటికీ కూడా సొంత గృహాలు లేని వారు ఉన్నారని ఇంటి పట్టాల కోసం కృషి చేసి న్యాయవాదుల కాలనీ ఏర్పాటు కోసం పని చేస్తామన్నారు.

# నల్లపురెడ్డిపల్లె పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో

**పులివెందుల, మార్చి 31, ప్రభాతవార్త :**



పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరకుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అన్ని జాతీయ కార్యక్రమాలలో ఇచ్చిన లక్ష్యాలను 100శాతం అందుకోవాలని చెప్పారు. ఆసుపత్రిలో కాన్పులు నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. నీటి డ్రమ్ములు, నీటితొట్లను పరిశీలించారు. ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటి డ్రమ్ములు, తొట్లను శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ఆరబెట్టిన తరువాత మరలా నీటితో నింపుకోవాలన్నారు. దీంతో దోమల లార్వాలు వృద్ధి చెందవన్నారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వై.ప్రదీప్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఎంపీహెచ్ఈవో సతీష్‌కుమార్, ఏఎన్ఎం నిర్మల, ఆశాకార్యకర్త శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని లేఔట్‌లపై చర్యలు తప్పవు

**వేంపల్లె, మార్చి 31, ప్రభాతవార్త :**



వేంపల్లె మండల పరిధిలోని గ్రామ పంఆయతీల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఔట్‌లపై ప్రభుత్వపరమైన చర్యలు తప్పవని అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి కృష్ణసింగ్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన వేంపల్లెలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి అనుమతి లేని లేఔట్‌లను గుర్తించి రాళ్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లె మండల, గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన లేఔట్‌లకు, భవన నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. 300చదరపు మీటర్ల వరకు పంచాయతీ కార్యదర్శుల వద్ద అనుమతి తీసుకోవాలని, ఆపైన ఉన్న లేఔట్, భవనాలకు అనుమతి తీసుకోవాలంటే అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని సంప్రదించాలని ఆయన కోరారు.

# వాహనాలు తనిఖీ : జరిమానా విధింపు

**దువ్వూరు, మార్చి 31, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ రహదారులలో శుక్రవారం ఎస్సై రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. జాతీయ రహదారిపై ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అలాగే దువ్వూరు - ప్రొద్దుటూరు రోడ్డులోని మురళీనగర్ పేట వద్ద వివిధ వాహనాలు తనిఖీ చేసి రికార్డులు సరిగా లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పలువురు వాహనాల డ్రైవర్లుకు కౌన్సి లింగ్ ఇచ్చారు. అలాగే వాహనదారులు రికార్డులు సక్రమంగా ఉంచుకొని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ సందర్భంగా పలు వాహనాలకు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

# కోడూరు అసెంబ్లి కన్వీనర్‌గా గడ్డం చెంగల్‌రాజు

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 31 ప్రభాతవార్త**



రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు అసెంబ్లి కన్వీనర్లను నియమించడం జరిగింది. ఈనేపథ్యంలో రైల్వేకోడూరు అసెంబ్లి కన్వీనర్‌గా బిజెపి సీనియర్ నాయకులు గడ్డం చెంగల్‌రాజును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తివంచన లేకుండా బిజెపి పార్టీకి నిరంతరం శ్రమిస్తానని, తనపై ఉంచిన ఈ భారాన్ని రాష్ట్ర పార్టీ అధిష్టానానికి నిత్యం కృతజ్ఞతతో పనిచేసి బిజెపి పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తానని గడ్డం చెంగల్‌రాజు అన్నారు.

# సామాజిక సేవల్లో ఎన్ఎస్ఎస్ పాత్ర గొప్పది

**వేంపల్లె, మార్చి 31, ప్రభాతవార్త :**



సామాజిక సేవ కార్యక్రమాల్లో జాతీయ సేవా పథకం పాత్ర గొప్పదని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని హరిజనవాడ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే గత ఏడు రోజుల నుండి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సమతుల్యం, విద్య, వైద్యంపై అవగాహన కల్పించేందుకు కృషి చేశారని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు వీలైనన్ని చోట్ల మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ముఖ్యంగా యువతి, యువకులు చదువుతో పాటు సేవాభావం కలిగి సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్లకు ముగిసిన శిక్షణ

**కడప ఎడ్యుకేషన్, మార్చి 31, ప్రభాతవార్త:**



ఉమ్మడి కడప జిల్లాలోని స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు నిర్వహించిన బేసిక్, అడ్వాన్స్‌డ్ శిక్షణతా కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు స్కౌట్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో ఈనెల 24వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో బేసిక్ శిక్షణకు 75 మంది, అడ్వాన్స్‌డ్ శిక్షణకు 23 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు హాజరయ్యారు. ఈ శిక్షణలో రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొని ప్రకృతి వైపరీత్యాలు సంబవించినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి అంశాలలలో ఏ విధంగా శిక్షణ ఇవ్వాలి, నైతిక విలువలు, మానవత విలువలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవా భావం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమణయ్య, ఎల్ఓసీలు వెంకటేశ్వర్లు, శకుంతలమ్మ, శంకరమ్మ, ఎస్‌టీసీలు ఉమాదేవి, మోహన్‌రావు, ఎన్ఓసీలు రజియా బేగం, ఏఎల్టీ శివప్రసాద్, రెండు జిల్లాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

# మట్లి సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**వీరబల్లి, మార్చి 31ప్రభాతవార్త:**



మండలంలోని మట్లి పంచాయతీలో ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ సోరావు నాగార్జునాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మట్లి యల్లంపల్లి కూడలి నందు సచివాలయం దగ్గర చాలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరందరు కలసి చలివేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మట్లి సర్పంచ్ సచివాలయం దగ్గరే కాకుండా ప్రజల కోసం పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఆలయన దాతృతానినికే నిదర్శనమన్నారు. ప్రతి ఏటా సర్పంచ్ ముందుకు వచ్చి మినరల్ వాటర్ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయనకు ప్రతి ఒక్కరూ అభినందించాలని ఆయన తెలిపారు. ఇలాంటి దాతలు ముందుక రావడం ఎంతో శుభ పరిణామమన్నారు. అందరూ ఈయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి పంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు బాకు రమణయ్య, కేశవులు, స్వచ్ఛభరత్ సిబ్బంది, వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్‌ను కలిసిన ముత్యాల ప్రసాద్‌రావు

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 31ప్రభాతవార్త:**



జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ని శుక్రవారం మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు కలిశారు. ఈసందర్భంగా పోరుమామిళ్ళ మండలంలో ఎస్సీలకు చెందిన భూములను కొంత మంది ఫోర్జరీ ఫారములు, పాస్ బుక్కులు సృష్టించుకుని నిజమైన లబ్దిదారులపైన ప్రభుత్వం ధౌర్జన్యం చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపైన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో, జిల్లా ఎస్పీలతో వెంటనే సమస్యను పరిష్కారం చేయమని ఆదేశించడం జరిగింది. ఇందుకు కమిషన్‌కి ముత్యాల ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రామనామస్మరణలతో సాగిన శ్రీరామ పాదుకాపట్టాభిషేకం కవిసమ్మేళనం

**ఒంటిమిట్ట మార్చి 31 ప్రభాతవార్త:**



కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సల్లో బాగంగా శుక్రవారం నిర్వహించిన శ్రీరామ పాదుకాపట్టాభిషక్తం కవి సమ్మేళనం రామనామస్మరణలతో ఆకట్టుకునేలా సాగింది. టిటిడి దార్మిక ప్రాజెక్టుల ఆద్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ఆద్యక్షత వహించిన తిరుపతికి చెందిన హేమంత్ కుమార్ మాట్లాడుతూ రామాయణాన్ని పలువురు కవులు వారి దృష్టి కోణంలో విలక్షణంగా వర్ణించారని తెలిపారు.ఒకే సభలో ఆయా కవుల దృక్కోణా న్ని తెలుసుకోవడం ఎంతో సంతోసించదగ్గ విషయమన్నారు. ఆనంతరం జగన్నా ద్ శా స్త్రి గడియారం వెంకటశేషాశాస్త్రి, రామయణం మల్లిరార్జునరెడ్డి, రామయా ణం కల్పవృక్షం మదుసూదన్,రంగనాధ రామాయణం శివారెడ్డి,వాల్మికీ రామాయ ణం భరత్‌శర్మ, చంపూరామాయణం నిలవేణి, మొల్లరామాయణం ఆనే ఆంశా లపై తమ కవితా చాతుర్యాన్ని వినిపించారు. ఆకట్టుకున్న దార్మిక సంగీత కార్యక్ర మాలు టిటిడి దార్మిక ప్రాజెక్టు ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దార్మిక సంగీత కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉదయ ం ఎస్వీసంగీత కాళశాల ఆద్యాపకులు మంగళద్వనిని వినిపించారు. ఆ తరువాత రంగాచార్యులు దార్మికోపన్యాసం చేశారు. సాయం త్రం ఎంఎబిలోకనాధరెడ్డి బృందం భక్తిసంగీతం వీనుల విందుగా సాగింది. రాత్రి మునిలక్ష్మి బృందం హరికధా గానం చేశారు.

# ముగిసిన శ్రీరామ నవమి వేడుకలు

**వాసవీ మాతకు వైభవంగా విశేష పూజలు**

**బద్వేలు అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త :**



పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కోదండరామ స్వామి దేవాలయంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాల నుండి కల్యాణ పట్టు వస్త్రాలను అందజేయడం జరుగుతుంది. ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు దరిశా వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ పట్టు వస్త్రాలను ప్రత్యేక బా ్యండు మేళతాళాలతో కోదండరామ స్వామి దేవాలయ కమిటీ వారికి అందజేశారు. శుక్రవారం కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా ముగించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయాకర్పూరం సమర్పించుకున్నారు. ప్రత్యేక ఉభయదాతలకు కోదండరామ స్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగా గోవిందయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు, మడియాల సుబ్బయ్య, పబ్బతి చక్రపాణి, యల్లనూరు వెంకట రమణ, సముద్రాల పుల్లయ్య, కొలిశెట్టి సుబ్బారావుతో పాటు పలువురు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ధర్మం దానం క్రమశిక్షణ నేర్పే పండుగ

**- ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి**

**రాయచోటి, మార్చి 31ప్రభాతవార్త:**



రంజాన్ పండుగ ధర్మం దానం క్రమశిక్షణ నేర్పే పండుగ అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మె ల్యే ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయ చోటి పట్టణంలోని అల్తా ఫ్ మసీదు నందు ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి కి క్రమశిక్షణ నేర్పిన ధర్మాన్ని దయాగుణాన్ని ప్రబోధించే పండుగలు కూడా ఉన్నాయన్నారు. వాటిలో రంజాన్ ఒకటి ముస్లింలకు అతిపెద్ద పండుగ ఇది ఇస్లాం ధర్మానికి మూలైన ఖురాన్ రంజాన్ నెలలో అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు భారీగా

# ఘనంగా ప్రారంభమైన గాలి దేవర జాతర

**బ్రహ్మంగారి మఠం, మార్చి 31 ప్రభాతవార్త :**



మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో జరగనున్న నడి వీధి పెద్దమ్మ గాలి దేవర, పోలేరమ్మ తల్లి జాతరను శుక్రవారం గ్రామసు లు భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభించారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే అమ్మవార్ల జాతర ఘనంగా నిర్వహించడం ద్వారా గ్రామంలోని ప్రజలతో పాటు పశువులు వృద్ధి చెంది, వేసిన పంటలు పుష్కలంగా పండి అధిక దిగుబడులు పొందడానికి ఈ గాలి దేవర ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తుల నమ్మకం. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో గాలి దేవరను నిర్వహించ తలపెట్టిన సందర్భంగా శుక్రవారం ఉదయం నుండి జాతరకు సంబంధించిన గాలి దేవర అమ్మవార్లకు నైవేద్యంను భక్తులకు అందజేశారు. అనంతరం వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గొల్లపల్లె సమీపంలోని గాలి దేవర వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న మహిళలు, పిల్లలు, పెద్దలు ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమం మొదట గాలి దేవరకు, రెండవ రోజు పెద్దమ్మ తల్లికి, మూడవ రోజు పోలేరమ్మ తల్లికి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బంధువులతో, స్నేహితులతో గ్రామం కిక్కిరిసిపోయింది. ఈ జాతర చేయడం ద్వారా పాడి పంటలు వృద్ధి చెందుతాయని గ్రామస్తుల ప్రగాఢ విశ్వాసం.

# శేష వాహనంపై దర్శనం ఇచ్చిన ఆయోధ్య రాముడు

**ఆకట్టుకున్న చిన్నారు కోలాటాలు**

**ఒంటిమిట్ట మార్చి 31 ప్రభాతవార్త:**



ఒంటిమిట్ట కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన శుక్రవారం రాత్రి శేషవాహనంపై సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి 7గంటలనుంచి భజన బృందాలు కోలాటాల నడుమ పురవీదులో వాహనసేవ జరిగింది. ఆధిశేషుడు స్వామి వారికి మిక్కిలి సన్నిహితుడు. త్రేతాయుగంలో లక్ష్మణుడుగా, ద్వాపర యుగంలో బలరాముడుగా శేషుడు అవతరించా డు.వైకుంఠంలోని నిత్య సూరులలో ఇతడు ఆద్యుడు. భూబారాన్ని వహించేది శేషుడే. శేషవాహనం ముఖ్యంగా దాస్యభక్తికి నిదర్శనం. ఆభక్తితో పశుత్వం తొలగి మానవత్వం దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్దిస్తాయి. గ్రామెత్స వంలో దారిపోడువునా చిన్నారులు, మహిళలు, వృద్దులు కోలాటాలు నిర్వ హించారు. ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేస్‌బాబు, ఆదికారులు వెంకటేషయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గోన్నారు.

# అంటరాని తనంను నిర్మూలించాలి

**చిన్నమండెం, మార్చి 31ప్రభాతవార్త:**



మండలంలోని దేవగుడిపల్లె హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తహశీల్దార్ శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూలించాలని కుల వివక్షత లేని సమాజాన్ని అన్ని కులాల వారితో సోదరభావంతో మెలగాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి. మైనార్టీ కులాల ప్రజలు కుల, మత, వర్గ, లింగబేధాలు లేకుండా అందరూ కలిసి మెలసి జీవించాలని తెలిపారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, బాల్య వివాహాలు అరికట్టాలని మూఢ నమ్మకాలను విడనాడాలని తెలిపారు. చట్టం ఎవరికి చుట్టం కాదని తప్పు చేస్తే ఎంతటి వారికీనా శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రహీం, సంక్షేమాధికారి బాషా, విఆర్వో సీమనాయక్ తదితరులు పాల్గొనా న్నరు.

# ప్రశాంతంగా రాజంపేట బార్‌అసోసియేషన్ ఎన్నికలు

**రాజంపేట అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త**

రాజంపేట బార్‌అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. న్యాయవాదుల మధ్య ఘర్షణ వాతావరణం ఉండడంతో పోలీసులు ముందు జాగ్రత్తగా బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ముగిసి బ్యాలెట్ పత్రాలు సీజ్ చేసినంతవరకు పోలీసులు అక్కడే పహారా కాశారు. బ్యాలెట్ బాక్సును రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్‌లో స్వాధీనం చేశారు. 125 ఓట్లు ఉండగా 121 మంది న్యాయవాదులు తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. కాగా హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు కౌంటింగ్ చేసేందుకు వీలులేని విషయం తెలిసిందే. కాగా బార్‌అసోసియేషన్ కౌంటింగ్ నిలిపివేసిన నేపథ్యంలో తదుపరి కొత్త బార్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు అయ్యేవరకు ప్రస్తుతం ఉన్న పాలకవర్గమే రోజువారి కార్యకలాపాలను నిర్వహించవచ్చని ఉత్తర్వులు జారీ అయినట్లు బార్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

# బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి హేమమైన చర్య

**గాలివీడు, మార్చి 31ప్రభాతవార్త:**



అమరావతి ఉద్యమకారులకు మద్దతు తెలపడానికి వెళ్లి వస్తున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి హేమమైన చర్య అని మండల శాఖ అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి సత్యకుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజదాని అమరావతినే కొనసాగించాలంటూ ఉద్యమిస్తున్న ఉద్యమకారులకు ప్రజాస్వామ్యబద్ధంగా కలసి సంఘీభావం తెలిపి వస్తున్న క్రమంలో సత్యకుమార్ వాహనంపై వైసిపి గుండాలు, రాళ్లతో, కర్రలతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి దాడులకు బిజెపి శ్రేణులు భయపడేది, ఇలాంటి ఘనటలు పునరావృతం అయితే అదే పందాలో ధీటుగా బదులిస్తామని హెచ్చరించారు. ఈ ఘటనకు కారణమైన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎర్రనాగు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలకం

**- సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి**

**రాయచోటి, మార్చి 31ప్రభాతవార్త:**



ఇంజనీరింగ్ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలకమని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం టెక్నికల్ కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ అంశాలపై విద్యార్థినీ విద్యార్థుల కోసం నాలుగు రోజులు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా వెస్సీ టెక్నాలజీస్ సంస్థ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, శిక్షణ సంస్థ సిబ్బంది జె. దుర్గా, జె. వసుంధర, మల్లికార్జున వెంకట పద్మజ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థివిద్యార్థులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే పిల్లలులో పౌష్టికత సాధ్యం

**- సిడిపివో పద్మావతి**

**రామాపురం, మార్చి 31ప్రభాతవార్త:**



చిన్న పిల్లల్లో చిరుధాన్యాలతో చేసిన ఆహారం పౌష్టికత ఇస్తుందని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో వై. పద్మావతి అన్నారు. మండలంలోని చిట్లూరు క్లస్టర్ పరిధిలోని బండపల్లి, కుమ్మర పల్లె, రాచపల్లి, చిట్లూరులోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం పోషణ పటా ్వడ కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉద్దేశించి ఆమె మాట్లా డుతూ అత ్యంత విలువైన పోషక పదార్థాలు, చిరుధాన్యాలతోనే ఆహారం మంచి దన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ప్రతిరోజు చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించా రు. అనంతరం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ఆ ప్రదర్శనలు తిలకించి చిరుధాన్యాలలో ఉన్న పోషకాలపై వివరించారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి మద్దిలేటి ఎహెచ్‌వో చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె. అరుణాదేవి, పద్మజ, తులసి, సుభాషిని, క్లస్టర్ పరిధిలోని చిట్లూరు కుమ్మరపల్లె బండపల్లి, రాచపల్లి పంచాయతీలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు ఈశా శిరీష, శైలజ ఆశ వర్కర్లు, గర్భవతులు, పిల్లల

# అభివృద్ధి పనులపై సమీక్ష

**దువ్వూరు, మార్చి 31, ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీలు గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు పూర్తి చేయాలన్నారు. పక్కా గృహాల నిర్మాణాలు కూడా వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి చేయాలన్నారు. సమీక్షలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునగ బహుళ ఆరోగ్య ప్రదాయని

**హెచ్ఎం కృష్ణమూర్తి**

**చిట్వేలి, మార్చి 31 ప్రభాతవార్త**



మునగాకు, మునక్కాయ ఆరోగ్యానికి బహుళ ప్రయోజనాన్ని చేకూర్చుతుందని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కస్తూర్బాగాంధీ బాలికల ప్రత్యేక అధికారి ఆదినారాయణరెడ్డి చేతులమీదుగా చిట్వేలి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు మునగ మొక్కలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. మునగ అన్నిరకాల పోషకాలతో కూడిన శాఖాహారమని, శరీరానికి, కంటిచూపుకు ప్రత్యేకించి ఐరన్, క్యాల్షియం, మాంసకృత్తులు సమృద్ధిగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యంలో మునగను ఒకభాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్‌ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు దుర్గరాజు, కందులవారిపల్లె ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటసత్యనారాయణ, మంగంపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం రవికుమార్, కెజిబివిఎస్ ఓ రూత్‌మేరీ తదితర ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎసిబిచే పట్టుబడిన విఆర్ఒపై విచారణ చేపట్టండి

**ఆన్‌లైన్‌లో భూభాగోతాలు... భారీగా చేతివాటం : బాధితుల ఆరోపణ**

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 31 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలో ఓబనపల్లె విఆర్ఒగా పనిచేస్తూ 2 రోజుల క్రితం ఎసిబి వారిచేత పట్టుబడిన యేసుదాసు పనిచేసిన శెట్టిగుంట, అనంతరాజుపేట, ఓబనపల్లె గ్రామాల్లో భారీగా నకిలీ పాసుపుస్తకాలు, నకిలీ ఆన్‌లైన్‌లు తదితర చేతివాటం పనులు విపరీతంగా చేసి ఉన్నారని బాధితులు భారీఎత్తున ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇతను పనిచేసిన శెట్టిగుంట ప్రాంతంలో ప్రతి రైతు వద్ద ఆన్‌లైన్‌లో అవకతవకలు, భూ భాగోతాలు, విపరీతంగా ఉన్నాయని అదేకోవలో అనంతరాజుపేట నందు నకిలీ పాస్‌పుస్తకాలను మంజూరు చేశారని, ఓబనపల్లె ప్రాంతంలో దళితులకు చెందిన భూమిని అగ్రవర్ణాలకు లక్ష రూపాయలు నకిలీ పాసుపుస్తకాలను ఇచ్చారని, అదేవిధంగా ఆ పనులు ఈ పనులు అని రైతుల వద్ద భారీగా ముడుపులు తీసుకొని ఎసిబికి దొరికిపోయాడని, ఇక ఆ నగదు గోవిందా అని ఒకరిలో ఒకరు చెప్పుకొంటూ కార్యాలయం వద్ద బోరున విలపించారు. ఇతనిపై కలెక్టర్ చొరవ చూపి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# మెరుగైన వైద్యం ప్రభుత్వ ధ్యేయం

**ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి**

**నందలూరు, మార్చి 31 ప్రభాతవార్త**



నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సొసైటి అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ సృజన తెలిపారు. మండల ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సి న అన్ని సదుపాయాలు సమకూరాయని ఆసుపత్రి అభివృద్ధి కొరకు ఇంకా నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్సు కొరత గురించి రాజంపేట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చెన్నకృష్ణ దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడే సమస్య పరిష్కారం చేశారు. కార్యక్రమంలో సభ్యులకు ప్రభుత్వం నుంచి అందిన నిధులు, వాటి ఖర్చు గురించి ఆడిట్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపి డిఒ డాక్టర్ సౌభాగ్యం, తహశిల్దారు ఉదయ్‌శంకర్‌రాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.